నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

బుధవారం 25 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 25, 2023 | NALGONDA | పేజీలు : 12 PAGES


మ్యానిఫెస్టోలో ప్రకటించిన బీఆర్‌ఎస్ పార్టీ

మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు

తొలి ఏడాది రూ.12వేలు.. క్రమంగా రూ.16వేలకు పెంపు

ఉమ్మడి జిల్లాలో 9.82 లక్షల మంది రైతులకు మేలు

ఏటా రూ.690 కోట్లకుపైగా ప్రభుత్వంపై అదనపు భారం

ఇప్పటికే సమర్థవంతంగా అమలవుతున్న రైతుబంధు

అన్నదాతను అన్ని విధాలుగా ఆదుకుంటున్న సర్కారు

పెట్టుబడి సాయం పెంపుపై హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



# రైతుబంధు@ ₹16 వేలు

అన్నదాతకు మరింత సాయం





సమైక్య పాలనలో ఆగమైన రైతులకు బీఆర్‌ఎస్ సర్కారు అండగా నిలుస్తున్నది. స్వరాష్ట్రంలో అన్ని విధాలుగా ఆదుకుంటూ దన్నుగా నిలుస్తున్నది. రైతు సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నది. ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్న రైతుబంధు సాయాన్ని మరింత పెంచనున్నది. ఇప్పటివరకు ఎకరాకు ఏడాదికి రూ.10 వేలు ఇస్తుండగా దానిని రూ.16 వేలకు చేయనుంది. ఈ మేరకు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. అధికారంలోకి రాగానే విడుతల వారీగా అమలు చేస్తామని స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాలో 9.82 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనున్నది. ప్రభుత్వంపై ఏటా రూ.690 కోట్లకు పైగా అదనంగా భారం పడనున్నది. రైతుబంధు సాయం పెంపుపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– సూర్యాపేట, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ)

మధ్య పేజీల్లో..




# అభివృద్ధే మా ఆయుధం

## చెడుపై మంచి గెలుపే విజయదశమి

విపక్షాల కుట్రలను ఛేదించి సీఎం కేసీఆర్ గెలిచి నిలిచాడు

పోరాడి సాధించిన తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపాడు

పదేండ్లలోనే వందేండ్ల అభివృద్ధి చేసిండు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

దసరా వేడుకల్లో పాల్గొన్న మంత్రి దంపతులు

జిల్లా వ్యాప్తంగా ఘనంగా విజయ దశమి సంబురాలు

జమ్మి చెట్టుకు పూజలు.. పలుచోట్ల రావణ దహణాలు



సూర్యాపేటలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దంపతులు, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

చెడుపై మంచిని బతికించాలనే సంకల్పంతో నాడు పాండవులు జమ్మిచెట్టు వద్ద ఆయుధ పూజలు చేసి సాధించిన విజయానికి ప్రతీకగా విజయ దశమి వేడుకలను జరుపుకొంటున్నామని, అదే మాదిరిగా 14 ఏండ్లు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధే ఆయుధంగా అన్ని రంగాల్లో సమూల మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం దసరా పండుగను పురస్కరించుకొని సూర్యాపేటలోని జమ్మిగడ్డలో జరిగిన వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. జమ్మి చెట్టుకు పూజలు చేసి ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. పదేండ్లలోనే వందేండ్ల అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని తెలిపారు. ఇక ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దసరా సంబురాలు అంబరాన్నంటాయి. జమ్మిచెట్టు పూజల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బంధుమిత్రులతో కలిసి సరదాగా గడిపారు. పలుచోట్ల రావణ దహణాలు కోలాహలంగా సాగాయి. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వేడుకలకు హాజరై జనాన్ని ఉత్సాహ పరిచారు.

– సూర్యాపేట టౌన్, అక్టోబర్ 24



నల్లగొండలోని వివేకానంద నగర్‌లో రావణ దహనం

లోపలి పేజీల్లో..

# సీఎం కేసీఆర్ సభకు చకచకా ఏర్పాట్లు

## రేపు మునుగోడుకు రానున్న బీఆర్‌ఎస్ అధినేత



మునుగోడులో ప్రజా ఆశీర్వాద సభా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

IVలో..

పెద్ద ఎత్తున తరలివచ్చేందుకు సిద్ధమవుతున్న జనం

సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మునుగోడుకు బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రానున్నారు. ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించనున్నారు. నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులతోపాటు సంక్షేమ పథకాల లబ్ధిదారులు తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతుండగా స్థానిక ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వసతులు, పార్కింగ్ తదితర వాటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

– మునుగోడు, అక్టోబర్ 24

# బీఆర్‌ఎస్‌కే జనం మద్దతు

అభివృద్ధి, సంక్షేమ పథకాలకు జేజేలు

యువత భవిష్యత్‌కు ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



దేవరకొండలో యువకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

8లో..